మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 17 జనవరి 2024 పేజీలు 8

### పిఎం-జన్‌మన్ పథకానికి 540 కోట్ల మొదటి విడత

# నిధులు విడుదల

- ప్రధాని నరేంద్ర మోడీ
- సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నదే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం
- నల్లమల్ల అటవీ ప్రాంతం తెలంగాణకు ఊటీ లాంటిది
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- నల్లమల్లను పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాం
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్) కింద లక్ష మంది లబ్ధిదారులకు గ్రామీణ గృహనిర్మాణ పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (పీఎంఏవై-జీ) మొదటి విడతను ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో మాట్లాడేందుకు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. న్యూఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులతో దేశవ్యాప్తంగా నిర్వహించిన పర్చువల్ సమావేశం ద్వారా వివిధ రాష్ట్రాల గిరిజనులతో ప్రధాని వంటగ్యాస్ కనెక్షన్లు, విద్యుత్, పైపుల ద్వారా మంచినీరు, గృహనిర్మాణం కోసం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్న తర్వాత వారి జీవితాల్లో వచ్చిన సానుకూల మార్పులపై లబ్ధిదారులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ మొదటి విడతగా రూ. 540 కోట్లను విడుదల చేసిన ప్రధాని కేంద్ర ప్రభుత్వం పదేళ్ల పాలనను పేదల సంక్షేమానికి అంకితం చేసిందన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో భాగంగా గత 45 రోజులుగా చెంచు గుడాల్లో వివిధ పథకాలకు అర్హులైన చెంచు లబ్ధిదారులకు నేడు పథకాలను అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో



మిగతా 2లో

## నర్వ మండల ప్రగతిపై డాక్యుమెంటేషన్ రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**నర్వ మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాల విజయ గాథలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నీతి ఆయోగ్ కార్యక్రమం క్రింద నర్వ మండలంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్వ మండలంలో ప్రతిశాఖ వారి విజయాలపై డాక్యుమెంటేషన్ రూపొందించాలన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలు నర్వ మండలంలో సక్సెస్ స్టోరీస్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు, పామాయిల్ తోటలు, వెటర్నరీ వ్యాక్సినేషన్, హార్టికల్చర్, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, న్యూట్రిషన్ పంపిణీ, ఆదర్శ అంగన్వాడి కేంద్రాలను సూచిస్తూ సక్సెస్ స్టోరీస్ పంపాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ గోపాల్ నాయక్, డిఎఒ జాన్ సుధాకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యత యుతంగా విధులు నిర్వహించి

## ప్రజల మన్ననలు పొందాలి

### - పట్టణ పోలీస్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల మేజర్ న్యూస్ :** బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని గద్వాల జిలా ఎస్పీ రితి రాజ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డ్సను, పరిసరాలను, పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అందులో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి సిబ్బంది యొక్క ప్రాపర్ యూనిఫామ్ మెంటేనేన్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు . రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్‌హెచ్‌వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్‌ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్,

మిగతా 2లో




### పాలమూరు - రంగారెడ్డి పథకానికి..

# జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలి

### సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్రమంత్రి ఎస్. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి ప్రభుత్వానికి కోరుతామని సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ కేంద్రమంత్రి జయపాల్ రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. వంశిచంద్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జీ.మధుసూదన్ రెడ్డి, వాకిట శ్రీహరి తదితరు నాయకులు జయపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వంశీచంద్రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణకు స్క్రీనింగ్ కమిటీచైర్మన్‌గా హరీష్ చౌదరి నియమితులయ్యారని,

మిగతా 2లో

## నేటి నుండి కృష్ణ బ్రిడ్జి పై రాకపోకలు నిషేధం

**కృష్ణ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జాతీయ రహదారి 167కృష్ణబ్రిడ్జి పైకర్ణాటక ప్రభుత్వం మరమ్మత్తు పనులు ప్రారంభించునున్నట్లు ఆదేశాలు జారీ చేయడంతో నేడు తెల్లవారుజామున 4 గంటల నుండి వాహనాల రాకపోకలు నిషేధించిన్నట్లు ఎస్ఐ విజయ భాస్కర్ తెలిపారు. రోడ్డు పై పూర్తిగా గుంతలు, ఐరాన్ రాడ్లు, తెలడంతో మరమ్మతు పనులు దాదాపు నేటి నుంచి 45 రోజుల పాటు

మిగతా 2లో





# అక్రమ ఇసుక వ్యవహారంపై ఒకరిపై ఒకరు దాడులు

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన చిలువేరు నరేష్

## - కేసు నమోదు చేసిన ఎస్ఐ వెంకట్ రెడ్డి

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** అక్రమ ఇసుక వ్యవహారంపై సోమవారం రాత్రి రాజాపూర్ మండలంలోని చెన్న వెళ్లి గ్రామంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న ఉదంతంలో ఆ గ్రామానికి చెందిన చిలువేరు నరేష్ తండ్రి జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. చిన్న వెళ్లి గ్రామానికి చెందిన జంగయ్య, పద్మమ్మ, కవిత, విమల, మల్లయ్యలపై అదే గ్రామానికి చెందిన తోట శేఖర్ రెడ్డి, తండ్రి రాంరెడ్డి, తోట మధు తండ్రి రాంరెడ్డి, మంగలి వెంకటేష్, రాజాపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్, వడ్ల రాజేష్ ఇరువురు తమపై దాడికి ఎక్కించారని చిన్నవిల్లి గ్రామానికి చెందిన చిలువేరు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

## నిధులు విడుదల

(మొదటిపేజీ తరువాయి)



88 చెంచుగుడాల్లో 3500 మంది చెంచులు ఉన్నారని,లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆధార్ కార్డులు, జన్ మన్ బ్యాంక్ అకౌంట్, ఆయుష్మాన్ భారత్ కార్డుల అందజేయడంతోపాటు ప్రత్యేక మెడికల్ ఎం ఎం యు వాహనాన్ని ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, మలీటపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు జిల్లాలోని చెంచుగుడాల్లో ఈ పథకం ద్వారా ఏర్పాటు జరగనున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలోని పీవీటీజీ ఆవాసాల్లోని వారందరికీ వివిధ పథకాలను మిషన్‌మోడ్‌లో పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు నల్లమల అటవీ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.నల్లమల్ల అటవీ ప్రాంతంలో అటవీజంతువుల ప్రాణాలకు వాటంకం కలగకుండా ప్రాధాన్యత ఇస్తూనే చెంచుల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రధాని వర్చువల్ సమావేశానికి ఎన్ఐసి కోఆర్డినేటర్ హర్షత్, శ్రీకర్ యాదవ్ సాంకేతిక ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఈ సమావేశంలో జన్ మన్ పథక జిల్లా పర్యవేక్షణ అధికారి, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి భాగ్యరాజ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, ఐటీడీఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, పిడి డిఆర్డిఏ నర్సింగరావు డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, ఆర్డీవో .ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, బీజేపి నాయకులు సతీష్ మాదిగ. అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, వటవర్లపల్లి సర్పంచ్ చత్రు నాయక్.మన్ననూరు సర్పంచ్ శ్రీరాములు, ఎంపిటిసిలు శ్రీనివాసు, మంతటి బాలమ్మ, స్థానిక ప్రజా ప్రతినిదులు 1100 మంది చెంచులు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 22న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ కమిటీ సమావేశం ఉంటుందని తెలిపారు. ఇక్కడి నుంచి కొంతమంది పేర్లను సీఈసీకి పంపిస్తారని. సీఈసీ మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎవరిని నిర్ణయించినా అందరం కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టడంలో జైపాల్ రెడ్డి కీలకపాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్రను మరువలేమని అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జైపాల్ రెడ్డి పేరు మీద కాంగ్రెస్ కార్యాలయం నిర్మిస్తామని, ఈ మేరకు సీఎం దృష్టికి తీసుకెళుతామని అన్నారు. ప్రభుత్వ వరంగా జైపాల్ రెడ్డి జయంతి నిర్వహిస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, సీజే బెనహర్, ఎస్పీ వెంకటేశ్, వసంత, బెక్కరి అనిత , సిరాజ్ ఖాద్రీ, అమరేందర్ రాజు, రాఘవేందర్ రాజు, సాయిబాబా, లక్ష్మణ్ యాదవ్, రాములు యాదవ్, అజ్మత్ అలీ, అవెజ్ , అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంజన్ షావలి ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

## - డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటయ్య





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** రేపటి నుంచి జరగబోయే దర్గా ఉత్సవాల గురించి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన అచ్చంపేట డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటయ్య అనంతరం వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సరఫరాను ట్యాంకర్ల ద్వారా ఏర్పాటు. పారిశుధ్య పనులకు 60 మంది సిబ్బందిని తాత్కాలికంగా ఏర్పాటుచేసి షిఫ్టులవారీగా పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడం కోసం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు షిఫ్టుల వారిగా డ్యూటీలు చేస్తారని అదే విధంగా పారిశుద్ధ్య సిబ్బందిని పర్యవేక్షించుటకు తాలూకా పరిధిలోని అందరు మండల పంచాయతీ అధికారులను .మండల పరిషత్ అభివృద్ధి అధికారులను సూపర్వైజర్లుగా విధులు అప్ప చెప్పడం జరిగింది వైద్య సిబ్బంది ద్వారా రెండు చోట్ల మెడికల్ క్యాంపులు ఒకటి ఉమామహేశ్వర దేవస్థానంలో. రెండవది రంగాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేస్తామని 10 టెంపరరీ టాయిలెట్స్ దర్గా పరిసరాల ప్రాంతంలో ఏర్పాటు చేస్తారని జాతరలో ఎలాంటి విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా మొబైల్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్టు అచ్చంపేట విద్యుత్ శాఖ అధికారి అంజనేయులు తెలిపారు నిరంతర విద్యుత్ ఇవ్వటమే తమ లక్ష్యమని విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు అదే విధంగా జాతరలో జిల్లా అధికారుల ఆదేశం మేరకు ఫోర్ వీలర్ కు 50 రూపాయలు త్రీ వీలర్ వెహికల్ కు 25 రూపాయల చొప్పున మరియు కొబ్బరికాయలు 50 రూపాయలు చొప్పున అమ్మకాలు జరుపుటకు నిర్ణయించామని అన్నారు కార్యక్రమంలో ఏఈఆర్డబ్ల్యూఎస్ మధు, రంగాపూర్, దర్గతాండ పంచాయతీ కార్యదర్శులు విష్ణు, శివ సర్పంచ్ లు చక్రి లచ్చు నాయక్, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో జవాన్ల సేవలు వెలకట్టలేనివి

## - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** దేశ రక్షణలో జవాన్ల సేవలు వెలకట్టలేనివి అని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆర్మీ దినోత్సవం పురస్కరించుకొని మఖ్తల్ మండల పరిదిలోని మంథన్ గోడ్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఆంజనేయులును శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఆర్మీ జవాన్లు ప్రాణాలు పణంగా పెట్టి రక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారని, కుటుంబానికి దూరంగా చలి, ఎండలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. జవాన్ల వీరోచిత సేవల కారణంగానే వంద కోట్ల మంది ప్రజలు హాయిగా జీవిస్తున్నారని అన్నారు. 1948 జనవరి 15వ తేదీన కమాండర్ కరియప్ప బాధ్యతలు స్వీకరించారని, వారికి గుర్తుగా ఏటా జనవరి 15న ఆర్మీ దినోత్సవం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జవాన్ల సేవలను ప్రతి ఒక్కరూ కొనియాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కృష్ణ బ్రిడ్జి పై రాకపోకలు నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతాయని తెలిపారు. కావున హైదరాబాద్, మహబూబ్నగర్, మక్తల్, నుండి వచ్చే వాహనాలు టై రోడ్డు నుండి జాతీయ రహదారి 150 హిందూపూర్, కడేచూరు, సైదాపూర్, గూడూర్, గూగల్, గబ్బుర్ మీదుగా రాయచూర్‌కు మళ్ళిస్తున్నట్లు సూచించారు. కాబట్టి వాహనాదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ప్రజల మన్ననలు పొందాలి

(మొదటిపేజీ తరువాయి)



బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ఎస్సై కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ నందు 5ఎస్ ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలయ్యేట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏవిధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్నిబిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి ,గుట్కా గుడుంబా సరఫరా పై, గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు. రిసెప్షన్ సిబ్బంది విధులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేసి పిర్యాదు దారులకు రీసిప్ట్ ఇవ్వాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వేంకటేశ్వర్లు, గద్వాల్ సి.ఐ. శ్రీనివాస్, పట్టణ ఎస్సై లు శ్రీకాంత్, షుకూర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు, విజేతలకు బహుమతుల ప్రధానం



**వంగూరు మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని వంగూరు గేట్ మల్లు అనంతరాములు కాలనీలో సోమవారం కాలనీవాసులు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో మహిళలు బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వకృష్ణయ్య మాట్లాడుతూ కాలనీలో ముగ్గుల పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోకాలనీ మహిళలు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గండికోట లక్ష్మణ్ గండికోట పెద్ద అంజయ్య గండికోట అంజయ్య గండికోట రామస్వామి గండికోట లక్ష్మణ్ గండికోట శ్రీనివాస్ శేఖర్ కుమారస్వామి మల్లేష్ యాదవ్ రంజిత్ కుమార్ ఎడ్ల శేఖర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధుల నుండి అన్నాసాగర్ గ్రామానికి రెండు హైమాక్స్ లైట్లుమంజూరు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** ఎంపీ నిధుల నుండి అన్నసాగర్ గ్రామానికి రెండు ఐమాస్ట్ లైట్స్ మంజూరు కావడం జరిగిందని సమాచార హక్కు చట్టం జిల్లా నాయకులు మోహన్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, నాయకులుకాశప్ప,నర్సిములు
గోవింద్, వెంకటప్ప, మల్లేష్ పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన విజేతలుగా సిందు. సహదేవి భాగ్యలక్ష్మి నిలిచారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు పోటీల్లో 120 మంది మహిళలు పాల్గొన్నారు అని వారు అన్నారు విజేతలకు సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి ఎంపీపీ సుదర్శన్. ఎంపీటీసీ గౌస్ ఆలయ కమిటీ అధ్యక్షులు ఎడ్ల శంకర్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మమల్లయ్య. వార్డు సభ్యులు గోపాల్ ఉస్మాన్ బాలస్వామి. చంద్రశేఖర్. నాయకులు లింగం. జగన్ గౌడ్. కోట్ల సత్యనారాయణ పర్వతాలు. రవీంద్ర. అలాగే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో ఘనంగా సంక్రాంతి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో వార్డ్ నెంబర్ నరేష్ స్వగృహంలో పాడి పంటలతో ముంగిట ముగ్గులతో ఈ సంక్రాంతి మీ జీవితాలలో కొత్త కాంతి నింపాలని కోరుకుంటూ సంక్రాంతి ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి.

# గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

### - క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలను చేరుకోవాలి - ఖాత్రావత్ రాజు నాయక్





**బాలానగర్ మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బాలానగర్ మండల పరిధిలోని కుంట తండాలో నిర్వహించిన జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు రాంజీ నాయక్ తండాకు చెందిన ఖాత్రావత్ రాజు నాయక్, ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్ ను నిర్వహించిన నిర్వాహకులకు అభినందించారు అలాగే జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి ఎనిమిది వేల రూపాయలు, రెండవ బహుమతి నాలుగువేల రూపాయలను అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు సాగి లక్ష్యాలను చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన గెలుపొందిన టీంకు ట్రోఫీను అందజేశారు. అనంతరం ఖాత్రావత్ రాజు నాయక్ మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించి, శారీరక మానసిక ఆరోగ్యానికి దోహద పడతాయని అన్నారు. స్థానిక యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్లో గెలుపొందిన టీంను ఆయన అభినందించారు. గ్రామీణ క్రీడలకు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజు నాయక్, రాందాస్ నాయక్, భద్రు నాయక్, రవి నాయక్, సంజు నాయక్, వార్డు సభ్యులు కాత్రావత్ రవి, రాజు నాయక్, రవి, మోతిలాల్, శ్రీను, జయరాం నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, యువకులు, గ్రామా పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### - ఐఎఫ్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహ




**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట మండల గ్రామపంచాయతీ కార్మికుల మండల జనరల్ బడీ సమావేశం భగత్‌సింగ్ భవన్ ప్రజాపంథా కార్యాలయంలో మంగళ వారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వక్తలుగా ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బి.నర్సింహా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది మొత్తాన్ని వెంటనే పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 50 ను రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాటియిటి చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి భీమా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రమాదం, అనారోగ్యం వల్ల వందల మంది చనిపోయిన గ్రామపంచాయతీ వర్కర్లకు నేటికీ బీమా అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ మినిస్టర్ సీతక్క గ్రామపంచాయతీ వర్కర్స్ గత పది సంవత్సరాలుగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతు సతమతమవుతున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం సంఘటితంగా ఐక్యంగా పోరాడాలని, వివిధ కార్మిక సంఘాల రాజకీయ లక్ష్యాలను అర్థం చేసుకోని నిజమైన కార్మిక వర్గం వర్గ దృక్పథం కలిగి ఉండాలన్నారు. నిరంతరం ఈ మండలంలో అనేక పోరాటాలు నిర్వహించిన ఐఎఫ్ టి యు కార్మిక సంఘం వెంట గ్రామ పంచాయతీ కార్మికులందరూ ఉండాలని కోరారు. గత సంవత్సరం 34 రోజులు కార్మికులు సమ్మె చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదు. సమ్మె విచ్చిన్నానికి కుట్రలు చేసిన ఎంతో నిబ్బరంగా ఓర్పుతో కార్మిక వర్గం పోరాడిందన్నారు. అదే స్పూర్తితో భవిష్యత్ పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలన్నారు గతంలో గ్రామపంచాయతీ కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలన్నారు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణయ్య, సాయిబాబా, మల్లేష్, సాయిలు, కిష్టప్ప, చంద్రప్ప, నర్సిములు, గోవిందు, బాలప్ప, శాన్నప్ప, అశోక్, ముకుందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

### - గోడ పత్రికల విడుదల చేసిన టీజేఎస్ నేతలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఈనెల 21న జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు య0ఏ ఖాదర్ పాష పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో తెలంగాణ జన సమితి గోడ పత్రిక లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షత పై రాష్ట్ర సదస్సుల్లో సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందన్నారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా తెలుపాలన్నారు. ఉద్యోగ విభజనను పూర్తిచేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలన్నారు. పెండింగ్ లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థల ఆస్తులు తెలంగాణకి విభజించాలని సదస్సు లో చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో హర్టీ కల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయలన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యా క్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. తెలంగాణలో పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కరించారించాలన్నారు. రాష్ట్రస్థాయి సదస్సు జనవరి 21న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్ హైదరాబాదు నందు ఉదయం 10 గంటలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన ప్రారంభమవుతున్నట్లు ఆయన తెలిపారు. నియంతను గద్దె దించిన తెలంగాణ ప్రజలకు జేజేలు తెలుపుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సు కు వనపర్తి జిల్లాలోని తెలంగాణ జన సమితి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ.కార్యమంలో తెలంగాణ జన సమితి పార్టీ ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ. మండల అధ్యక్షులు పిక్కిలి బాలయ్య. టౌన్ అధ్యక్షులు రఘు నాయుడు. టౌన్ ప్రధాన కార్యదర్శి శాంతారాం నాయక్. నక్క వెంకటస్వామి. వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలిచిన కొద్ది భక్తులకు కొంగు బంగారంగా.. నిరంజన్ షా వలి దర్గా

## - కుల మతాలకు అతీతంగా గంధము ఉత్సవాలు
## - నేడే నిరంజన్ షావలి గంధం ఉత్సవాలు ప్రారంభోత్సవం

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నల్లమల ప్రాంతంలో కొత్త సంవత్సరం కొత్త పండుగలు, ఎన్నో అందమైన దృశ్యాలు ప్రకృతి సహజంగా పురుడు పోసుకున్న దట్టమైన అడవితల్లి సోయగాలు, కొండల మధ్య కృష్ణానది పరవళ్లు దట్టమైన కొండలు పశువుల కిలకిలారావాలు సవ్వడులు మధ్య, కొలువుదీరిన ఏడు వందల సంవత్సరాల నాటి చరిత్ర కలిగిన సయ్యద్ హజ్రత్ నిరంజన్ షా వలి దర్గ గంధం ఉత్సవాలు నేటి నుండి అంగరంగవైభవంగా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.. ఆనవాయితీగా మొదటిగా అమ్రాబాద్ మండలం నుంచి గంధ ఉత్సవాన్ని నిర్వహించేవారు అయితే, స్వాతంత్రం సిద్ధించిన తర్వాత నిజాం పరిపాలన అంతం అవడం ద్వారా అదే క్రమంలో పటేల్ వ్యవస్థ రూపకల్పన ద్వారా అచ్చంపేట పట్టణం నుండి నారాయణ పటేల్ వంశీయుల ఇంటి వద్ద నుండి గంధం ఉత్సవం నేటి వరకు కొనసాగుతున్న పరంపర వైనం... కాగా భక్తులకు కొలిచిన కొద్ది కొంగు బంగారం తో పాటు పిలిస్తే పలికే దైవంగా నిరంజన్ షావలిని భక్తులు విశ్వసిస్తారు అని నామకరణం ఉంది. ఇదిలా ఉండగా అచ్చంపేట మండలంలోని రంగాపూర్. దర్గతాండ గ్రామాలలో ఉమామహేశ్వరం బ్రహ్మోత్సవాలు అదే క్రమములో నిరంజన్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కావడం ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా పండుగ వాతావరణం నెలకొంది. దర్గా చరిత్ర:కొలువుదీరి ఏడు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన నిరంజన్ షా వలి దర్గా మానవుల శ్రేయస్కరం కోసం, ప్రజలు అందరూ సన్మార్గంలో నడవాలని సదుద్దేశంతో ఐదు మంది అన్నదమ్ములు భక్తి సన్మార్గంలో ఈ ప్రాంతానికి వచ్చినట్టు చరిత్ర ఆధారాలు ఉన్నాయి ఒక్కొక్కరు తమకు నచ్చిన ప్రదేశాలలో స్థిరపడ్డారు. గతంలో అమ్రాబాద్ తహసిల్దార్ కార్యాలయానికి కలెక్టర్ గా







బ్రిటిష్ అధికారి పరిపాలన అధికారి గా ఉండేవారు. అయితే మన్ననూర్ గ్రామంలో బ్రిటిష్ అధికారి నిద్రలో ఉండగా.. రంగాపూర్ గ్రామంలో నిరంజన్ షా వలి దర్గా సమాధి ఉన్నట్టు కల రావడం ద్వారా బ్రిటిష్ అధికారి రంగాపూర్ గ్రామంలో పర్యటించి ఆయన చరిత్ర తెలుసుకొని గంధం ఉత్సవాలు నిర్వహించినట్లు సంరక్షకులు తెలిపారు.. ఆనాటి నుంచి నేటి వరకు పరంపర కొనసాగుతున్నట్లు ప్రజలు మూతవల్లి వంశీయులు తెలిపారు.

**విశిష్టతలు:** దర్గా యొక్క విస్తీర్ణం నలభై మూడు ఎకరాల ఇరవై మూడు గంటలు ఉన్నది. భక్తులు పిలిస్తే పలికే దైవంగా కొలిచిన కొద్ది కొంగుబంగారంగా నిరంజన్షా వలి స్వామిని భక్తులు విశ్వసిస్తారు. తెల్లవారుజామున గంధం దర్గా కు చేరిన వెంబడే భక్తులు ముక్కు బడుల రూపంలో పొట్టేళ్లతో కందుర్లు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకుంటూ భక్తి చాటుకుంటారు. అనంతరం కులమతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం ఎంతో నిష్ట భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించడం విశిష్టతలు

**ప్రత్యేకతలు:** జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం( మేళా)లో రంగులరాట్నం తో పాటు వివిధ రకాల స్వీట్లు చిన్నారులకు వివిధ రకాల ఆట వస్తువులు, ఆడపడుచులకు వినూత్న రీతిలో రోల్ గోల్డ్ బంగారు వస్తువులు మహిళలు కొనడం ఆనవాయితీ వివిధ రకాల స్వీట్స్ జాంగ్రీలు, షి ఖ్ కవాబ్స్ ఇష్టంతో తినడం ఎంజాయ్ చేయడం ప్రత్యేకతలు.

హైదరాబాదు నుండి రంగాపూర్ గ్రామానికి ఎలా రావాలి: సిటీ నుండి కడ్తాల్, అమన్ గల్, కల్వకుర్తి నుండి అచ్చంపేట చేరుకోవాలి అచ్చంపేట నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో దర్గా తాండ గ్రామంలో కొలువుదీరిన నిరంజన్ షా వలి దర్గా ఉంటుంది.. జాతర ఉత్సవాల్లో భాగంగా రంగాపూర్ గ్రామానికి ప్రత్యేక బస్సులు నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ తెలిపారు. 17వ తేదీన రాత్రి గంధం ఉత్సవాలు 18వ తేదీన ఖవ్వాలి దీపారాధన 19వ తేదీన జ్యారత్ లు ఉంటాయని నిర్వాహక కమిటీ సభ్యులుమూతవల్లీలు తెలిపారు. అదేవిధంగా జాతరలో ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఎక్సైజ్ శాఖ అధికారులు పైసలకు కక్కుర్తి పడకుండా భక్తులు ఎంతో నిష్టతో, తమ మొక్కుబడులను చెల్లించుకోడానికి భక్తిశ్రద్ధలతో వస్తున్న సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా మద్యం బెల్ట్ షాపులు ఎన్నో విచ్చలవిడిగా మెరుస్తూ, ఇష్టానుసారంగా ధరలకు అవుతున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని భక్తుల నుంచి సర్వత్రా విమర్శలు అధికంగానే ఉన్నాయి. తద్వారా ఎక్సైజ్శాఖ అధికారులు చర్యలు చేపట్టి మద్యం బెల్టుషాపులను నివారించాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు.అదేవిధంగా దర్గాకు ప్రహరీ గోడ తో పాటు మౌలిక వసతులు లైన బాత్రూంలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

## నిరుపేద వృద్ధులకు దుస్తులు పంపిణీ



**చిన్నచింతకుంట మేజర్న్యూస్ :** మండల పరిధిలో అప్పంపల్లి గ్రామంలో మాసన్న మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి. బాలమ్మ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నిరుపేద వృద్ధులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాసన్న మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జి.శంకర్, మాసమ్మలు నిరుపేద వృద్ధులకు 100. మందికి దుస్తులు పంపిణీ చేశారు. జి శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయడం అలవర్చుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాసన్న మెమోరియల్ ఫౌండేషన్ సభ్యులు. జి కమలాకర్. జి. సుదర్శన్. భగవాన్. గ్రామ మాజీ సర్పంచ్. శ్రీనివాస్ రెడ్డి. రాఘవరెడ్డి. కరుణాకర్. సీతన్న నాగిరెడ్డి వేముల రాజారెడ్డి కురువ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు



**పానగల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్రామాలలో గత మూడు రోజుల పాటు సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు. మహిళలు ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు, యువత గాలి పటాలను ఎగరవేసి ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా, ఆలయాల చుట్టూ రైతులు ఫలహారం బండ్ల ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో గ్రామం మండల జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు, సంక్రాంతి వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**వంగూరు మేజర్ న్యూస్ :** దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు డబ్బు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు ఆలయానికి రహదారి తో పాటు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి నారాయణరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్, వైస్ చైర్మన్ చిన్న చెన్నయ్య సలహాదారులు వెంకటస్వామి కేశవులు పద్మయ్య గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ





**మిడ్జిల్ మేజర్న్యూస్:** ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా మండల పరిధిలోని పస్పుల గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు, జైపాల్ రెడ్డి సమీప బంధువు నంద్యాల క్రిష్ణా రెడ్డి అధ్వర్యంలో మంగళవారం ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించారు, అదేవిధంగా పస్పుల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి 10,000, రెండవ బహుమతి 5000 లను విజేతలకు అందించారు ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, శేఖర్ రెడ్డి, ఇస్తారయ్య, బలరాం, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జూపల్లి అరుణ్



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బండపల్లి గ్రామానికి చెందిన కొమారి నాగేశ్వర్ అనే వ్యక్తి మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు కాంగ్రెస్ యువ నాయకుడు జూపల్లి అరుణ్ బండపల్లి గ్రామానికి వెళ్లి నాగేశ్వర్ మృతుదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూపల్లి అరుణ్ నాగేశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. నాగేశ్వర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు, అనంతరం నాగేశ్వర్ కుటుంబ సభ్యులకు జూపల్లి అరుణ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అయన వెంట స్థానిక ఎంపీటీసీ ప్రేమ్ కుమార్ నాయుడు నాయకులు బ్రహ్మయ్య రాము యాదవ్ లక్ష్మయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేదలకు భరోసా



**గండీడ్ మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పేదల అభివృద్ధికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పేదలకు భరోసా కల్పిస్తున్నారని గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు ప్రభునాయక్ అన్నారు. మంగళవారం పెద్ద వార్వాల్, సాలార్‌నగర్ గ్రామాలలో బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని గ్రామ ప్రజలకు మండల బిజెపి అధ్యక్షులు ప్రభు నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో సాలార్‌నగర్ సర్పంచ్ సత్యమ్మ, గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు ప్రభు నాయక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి, శక్తి కేంద్ర సహాయ ఇంచార్జి భద్రేశ్వర్, బంటు కృష్ణయ్య, నర్సప్ప, సాయిలు, నరేష్, ఆంజనేయులు, నర్సింలు, బాలప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బీఎస్పీ అధినేత్రి మాయావతి జన్మదిన వేడుకలు : బీఎస్పీ నాయకులు సందీప్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలను అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగిందని బీఎస్పీ నాయకులు సందీప్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఎస్పీ అధికారంలోకి వస్తుందని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తామని తెలిపారు నేటి యువత రాజకీయాలపై అవగాహన పెంచుకొని రాజకీయాల్లోకి రావాలసిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు నేటి యువతే భవిష్యత్ నాయకులు అని తెలిపారు కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు జాకీర్, గుద్దటి కృష్ణ, రమేష్ సాహెబ్, శేఖర్, శోభన్ బాబు, రాఘువేందర్ గౌడ్, కరుణాకర్ యాదవ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో ముందుండాలి



**ఉండవెల్లి మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉండవెల్లి మండల పరిధిలోని కంచుపాడు గ్రామం లో ఖబడి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గ్రామానికి చెందిన వడ్డెమాన్ సుధాకర్ రెడ్డీ, సర్పంచ్ శేషన్ గౌడ్,సూర్య రిపోర్టర్ అబ్దుల్ నబి, అడ్డాకుల మద్దిలేటి, వీరు, సురేష్ , ముఖ్య అతిథిగా పాల్గొని ఖబడ్డీ పోటీలను నిర్వహించిన నిర్వాహకులకు అభినందించారు అలాగే ఈ పోటీలలోలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు సాగిలక్ష్యాలను చేరుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా వడ్డెమాన్ సుధాకర్ రెడ్డీ మాట్లాడుతూ, క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందించి, శారీరక మానసిక ఆరోగ్యానికి దోహద పడతాయని అన్నారు. స్థానిక యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్లో గెలుపొందిన టీం ను ఆయన అభినందించారు. గ్రామీణ క్రీడలకు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల నరసింహ, వెంకటేష్ గౌడ్, రామకృష్ణ, విశ్వేశ్వరరావు, బాలకృష్ణ,ఈ శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్లు, మధు, స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, యువకులు, గ్రామా పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆలయ ప్రచారములో బాగమే క్యాలెండర్ ఆవిష్కరణ

- జోగుళాంబ ఆలయ ఇఓ పురేందర్ కుమార్
- క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపురం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలను ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విస్తృతస్థాయి ప్రచారాన్ని కల్పించేందుకు గాను ఆంగ్ల నామ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించినట్టు ఆలయ ఈవో పురేందర్ కుమార్ అన్నారు. సోమవారం జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఆలయానికి సంబంధించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పురేందర్ కుమార్ మాట్లాడుతూ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల్లో జరిగేవివిధ పూజా కార్యక్రమాలు వాటి వివరాలు ఆలయ దర్శన వేళలు అదే విధంగా చండీ హోమాలు రుద్రహోమాలు వంటి అనేక విషయాలను పొందుపరుస్తూ ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఇక్కడ దర్శించాల్సిన ఆలయాల వివరాలను కూడా ఈ క్యాలెండర్ లో చిత్రమాలిక రూపంలో ఆవిష్కరించామన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో తాను సహకరిస్తానని అన్నారు. అదేవిధంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఏటా భక్తుల సహకారంతో నూతన ఆంగ్ల నామ సంవత్సర క్యాలెండర్ ముద్రించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కర్నూలు నగరానికి చెందిన బీకేసింగ్ అనే ప్రముఖ వ్యాపారవేత్త 30వేల క్యాలెండర్‌లను ముద్రించి ఆలయానికి అందజేశారని అన్నారు. కాగా ప్రతీ గ్రామానికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల క్యాలెండర్న్లు అందజేసేందుకు గాను ఆలయ ఈవో సూచన మేరకు ఆలయంలో పనిచేసే ఉద్యోగులు కూడా ముందుకు రానున్నారన్నారు. ఈ తరుణంలో తాను కూడా రూ. 5వేల క్యాలెండర్ ను ముద్రించి భక్తులకు విరివిగా పంపిణీ చేస్తానని ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఆలయ పాలకమండలి మాజీ ధర్మకర్త ఇల్లూరి వెంకటరామయ్య శెట్టి సైతం క్యాలెండర్ల ముద్రణకు తనవంతు సహాయకంగా 5వేల రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య పాలకమండలి సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి ,వెంకటనారాయణ, సి వెంకటేష్, సత్తన్న మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# జనహృదయ నేత నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** జనహృదయ నేత మాధారం సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీఎన్‌ఆర్ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పేదలకు ఆర్థిక చేయూత ఇవ్వడంతో పాటు మృతుల కుటుంబాలను ఆదుకుంటూ పేదల మనిషిగా పేరు ప్రఖ్యాతలు గడించారని అన్నారు. ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి భరోసానిస్తున్నా ఆయనకు జననిరాజనాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. అంతకుముందు మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణులు ద్యాప నిఖిల్ రెడ్డి పేర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ నాయక్, నాయకులు ఆయూబ్ పాషా, వహీద్, మనోహర్ రెడ్డి, సమి, సంగప్ప, సంతోష్ రెడ్డి, శివకుమార్, ఆదినారాయణ, జంగారెడ్డి, రాజు, గణేష్, కిష్టయ్య, కొండల్, రమేష్, మహేష్, రఫీక్, జగదీష్ మండల, గ్రామాల నాయకులు, డీ ఎన్ ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం





**మిడ్జిల్ మెజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ టీం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహించిన 14వ సీజన్ క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఫైనల్ మ్యాచ్ తిలకించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ క్రీడలు అనేవి యువతతో ఉత్సాహాన్ని అందిస్తూ పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని క్రీడలతో స్నేహబంధాలు మెరుగవుతాయని గెలుపోటములు సహజమని వారు అన్నారు విజేతలుగా నిలిచిన స్కై బ్లూ కెప్టెన్ కరుణాకర్ జట్టుకు 20.వెలు రన్నర్స్ గా నిలిచిన ఎల్లో టీం కెప్టెన్ మల్లేష్ జట్టుకు 10.వేల రూపాయల నగదును ఎంపీపీ సుదర్శన్ బిఎస్ఎన్ఎల్ టీం సభ్యులు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఎండి గౌస్ నాయకులు వెంకట్ రెడ్డి. ఎడ్ల శంకర్ మామిడి భాస్కర్ రవీంద్ర ఉస్మాన్ ప్రదీప్ రెడ్డి పర్వతాలు. క్రీడాకారులు శివ రాములు నిస్సార్ రమేష్. నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రతిరోజు ఒక గంట క్రీడా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అని వెన్నచేడ్ గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి అన్నారు.వెన్నచేడ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన టీంకు,రెండో స్థానంలో నిలిచిన టీంకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి,గ్రామ పెద్దలు మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు, క్రీడలలో రాణించాలని,నిత్యం క్రీడలలో సాధన చేయడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఎదుగుదలకు తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి,మాజీ సర్పంచ్ అనంత లక్ష్మారెడ్డి,గ్రామ పెద్దలు రామ్ రెడ్డి,చెన్నయ్య,ఆశన్న గౌడ్,పులిందర్ రెడ్డి, దయానంద్,రమేష్ చారి, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ఉర్సు సందర్భంగా స్లో బైక్ రేస్‌లు



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని పంచదేవ్ పహాడ్ గ్రామంలో సంక్రాంతి ఉర్సు సందర్భంగా శ్రీ పాదఛాయా ఆశ్రమం వారు బహుమతి దాతగా అయోధ్య నగర్ యూత్ నిర్వహించిన స్లో బైక్ రేస్ పోటీలు నిర్వహించారు ఆ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు మొదటి బహుమతి గొల్ల నవీన్ కు 5000/ రూపాయలు, రెండవ బహుమతిగా కె.అంజనేయులు 3000/ రూపాయలు, మూడవ బహుమతిగా చందపూర్ రమేష్ కు 2000/ రూపాయలు గెలుపొందడం జరిగింది. ఈ స్లో బైక్ రేస్ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అయోధ్య నగర్ యూత్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచదేవ్ పహాడ్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా ముగిసిన ఆటల పోటీలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో యువత ఆటలు పోటీలలో పాల్గొని ప్రతిభ చాటుకున్నారు.గెలిచిన జట్లకు బహుమతుల ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా శనివారం నుంచి సోమవారం వరకు నవాబ్ పేట టౌన్ లో నవాబ్ పేట ప్రీమియర్ లీగ్ కు 1 మొదటి బహుమతి, 2 రెండవ బహుమతి,షీల్డ్స్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డీ ఇచ్చారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా వచ్చిన దుష్యంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఇక నుండి ఎలాంటి ఆటల పోటీల్లో అయినా గ్రామంలో జరిగే క్రీడలకు సహకరించాలని క్రీడాకారులు పేర్కొన్నారు.టోర్నమెంట్ ను విజయవంతముగా నిర్వహించిన గ్రామ పెద్దలకు, ఆర్గనైజర్స్ కు అన్ని టీమ్ ల క్రీడాకారులకు ప్రేక్షకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.విన్నర్ టీమ్ బిట్టు టీమ్ రన్నర్ అప్ టీమ్ ప్రకాష్ టీమ్ బెస్ట్ బ్యాట్స్మెన్ – కుచూరి రఘు కుమార్ లకు బహుమతులు అందజేశారు.

# సేవే లక్ష్యంగా రాఘవేందర్ నాయక్ ముందడుగు

- తండాలో ఎవరు చనిపోయినా ఆర్థిక సహాయం చేస్తూ..
- పలువురి మన్ననలు పొందుతున్న రాఘవేందర్ నాయక్





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తనకు నచ్చిన మార్గాన్ని ఎంచుకుని సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామ పంచాయతీకి చెందిన సభావట్ రాఘవేందర్ నాయక్. రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీకి చెందిన రాఘవేందర్ నాయక్ ఆ గ్రామపంచాయతీలో గల తండాల్లో ఎవరూ చనిపోయిన నేనున్నానంటూ వారికి తన వంతు సహాయం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. గత సంవత్సరం కాలంగా ఆయా తండాల్లో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ నేనున్నానని భరోసా కల్పిస్తూ ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తూ వారికి మనోధైర్యాన్ని ఇస్తున్నారు. బీటెక్ ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన రాఘవేందర్ నాయక్ ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో గ్రామపంచాయతీలోనే ఉంటూ రాజకీయంగా రాణిస్తూ పలువురికి సేవా కార్యక్రమాలు చేసే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. తాజాగా సింగమ్మగూడ గ్రామ పంచాయతీ హేమ్లా నాయక్ తండాలో 7వ వార్డు సభ్యురాలు సభావత్ లక్ష్మి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న సింగమ్మగూడ తండా యువనాయకులు సభావత్ రాఘవేందర్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి రూ. 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట గ్రామపెద్దలు సభావత్ వెంకట్ నాయక్, సభావత్ హిర్యా నాయక్, విస్లావత్ రాజ్యా నాయక్, సభవత్ రాములు నాయక్, పట్లావత్ భిక్యా నాయక్,విస్లావత్ నార్యా నాయక్,కేతావత్ రెడ్యా నాయక్,విస్లావత్ శ్రీను నాయక్, సభవత్ రెడ్డి, కేతావత్ బాల్యా నాయక్, సభవత్ రూప్సింగ్ నాయక్, దేవ్సింగ్ నాయక్, సభవత్ బాబు(జగ్గీ) గ్రామ యువకులు సభావత్ రెడ్యా నాయక్, పట్లావత్ నరసింహా నాయక్, సభవత్ హతిరం నాయక్, సభవత్ సికిందర్ నాయక్, రమేష్, నరేష్, పీ.,శివకుమార్ శ్రీకాంత్, దశరథ్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు కారం సినిమాలో విలన్ల పేర్లు మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి, లేకుంటే థియేటర్లు దగ్గర ఆందోళనలు చేస్తాం : ఎస్.ఎఫ్.ఐ.



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు కమ్యూనిస్టు మహాయోధులైనటువంటి మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతరకరమనీ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, గుంటూరు కారం సినిమా చిత్ర బృందం, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాసు తక్షణమే క్షమాపణ చెప్పాలి. సినిమాలో విలన్ల పాత్రలకు సంబంధించి సమ సమాజం కావాలని ఆకలి, పేదరికం పోవాలని కోరుకున్న మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టడం వారిని అవమానించడమే. సినిమాలో మహనీయులను అగౌరపరిచే విధంగా ఉన్న సన్నివేశాలను తక్షణమే తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ప్రస్తుతం ఉన్నటువంటి పెట్టుబడిదారీ విధానాల ఆలోచనలు కనుగుణంగా సినిమాలు తీయడం పలువురి డైరెక్టర్లకు ఆనవాయితీగా మారింది. వాస్తవాలను వక్రీకరించే విధంగా సినిమాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా నేడు వస్తున్న సినిమాలు చరిత్రను వక్రీకరణ చేసి తీసుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ కు నిజంగా సిద్ధ శుద్ధి ఉంటే ప్రపంచ మానవాళి,విప్లవాలకు దారులు చూపిన మార్క్స్ లెనిన్ల జీవితాల ఆధారంగా సమాజ గమనానికి ఉపయోగపడే విధంగా సినిమాలు తీయగలరా అని ప్రశ్నించారు.? మార్క్స్, లెనిన్ రచించిన సిద్ధాంతం ఆధారంగా అనేక దేశాల్లో విముక్తి పోరాటాలు జరిగాయని, పేదరికం నుండి విముక్తి పొందారని అలాంటి మహోన్నత వ్యక్తులు పేర్లను విలన్లుకు పెట్టడం సిగ్గుచేటు తివిక్రమ్ తక్షణమే వాటిని తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.లేకపోతే థియేటర్లు ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# మైసమ్మ తల్లికి ఘనంగా బోనాలు









**మద్దూరు మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామంలో వెలసిన మైసమ్మ జాతర రెండు రోజులపాటు ఘనంగా జరుగుతున్నాయి. మొదటిరోజు మైసమ్మ తల్లికి గ్రామంలో ఉన్న ప్రతి గడప నుండి బోనాలతో గ్రామంలో ఊరేగిస్తూ అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. అనంతరం భక్తులు అమ్మవారికి నైవేద్యం చెల్లించి, మొక్కలు చెల్లించుకున్నారు..భక్తులు కోరుకునే కోరికలు తీర్చే మైసమ్మ తల్లి దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం రెండు రోజులపాటు జరిగే కబడ్డీ పోటీలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.

## ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ఎర్రగట్టు తండాకు చెందిన లావుడియా జమ్ములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం నాడు అందజేశారు ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవత దృక్పథంతో 5000 రూపాయలను పంపించగా నాయకులు కుమారుడు లక్ష్మణ్ నాయక్ అంద చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉప అధ్యక్షుడు మంగ దొడ్డి నాగశేష్ యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పి రు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య నరేందర్ శాంతయ్య శివ మెకానిక్ శంకర్ రాములు కృష్ణయ్య రమేష్ రవి నాయక్ బుచ్చన్న నాయక్ హనుమంతు నాయక్ అర్చన నాయక్ నాయక్ తదితరులున్నారు.

## ముగిసిన సంక్రాంతి సంబరాలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించు కున్నారు. హిందువులకు ముఖ్యమైన పండుగలు సంక్రాంతి పండగ దీనినే పెద్ద పండుగ అని కూడా అంటారు. మొదటిరోజు భోగి పండుగ భోగి మంటలు వేయడం రెండవ రోజు సంక్రాంతి దైవ కార్యక్రమాలు నిర్వహించడం. మూడవది కనుమ పండుగ దీనిని పశువుల పండుగ అని కూడా అంటారు. పశువుల పండగ రోజు సంక్రాంతి రైతులకు అండగా ఉండి తమ పొలాలలో వ్యవసాయానికి సహకారం అందించిన పశువులకు ఆరోజు శుభ్రంగా స్నానాలు చేయించి కుంకుమ బొట్లు అలంకరించి వాటికి ఇష్టమైన ఆహారాన్ని తినిపిస్తారు. ఈ మూడు రోజులు కలిపి పెద్ద పండుగ అని అంటారు. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు చేరుకొని బంధువులు రావడం పిల్లలు రావడం అందరూ కలిసి ఎంతో వినోదంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా అందరూ కలిసి పండుగను ఆనందంగా నిర్వహించుకుంటారు .అందులో భాగంగానే గ్రామాలలో వేడుకలు జరుపుకోవాలని ఆటలు ఆడుకోవడం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం మొదలైనవి బంధువులతో కలిసి ఎంతో ఉత్సాహంతో కొత్త కొత్త వారి మధ్య కొత్త కొత్తగా బట్టలు ధరించి కొత్త వారిని పరిచయాలు చేసుకుంటూ. ఎంతో ఆనందాన్ని పంచుకుంటారు .మూడు రోజులపాటు ప్రతి గ్రామంలో కూడా జనంతో నిండిపోయి .కులాహలంగా కార్యక్రమాలను జరుపుకుంటారు .ఈ పండుగకు చేసిన ప్రత్యేకమైన తిను బండారాలను ఒక్కరూ పంచుకుంటూ నోర్లు తీపి చేసుకుంటారు.వారి యొక్క జీవిత విషయాలని తెలుసుకుంటారు .అందులో భాగంగానే గ్రామాలలో ఉండే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకుంటారు. అలాగే యువత ఎక్కువగా ఆట పోటీల్లో నిమగ్న మై ఆసక్తికరమైన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఈ మూడు రోజుల పండుగను ఎంతో సంతోషంగా గడుపుతుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు యువకులు ప్రజలు యువకులు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు.

## కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన ఉదయ్ కుమార్, రాజులకు సన్మానం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన యువకులు ఉదయ్ కుమార్ యాదవ్, రాజు ముదిరాజ్ లు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మున్ముందు ఉన్నత పదవులను పొందాలని ఆశీర్వదించారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.

# ముగిసిన మూడు రోజుల సంక్రాంతి సంబరాలు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. హిందువులకు ముఖ్యమైన పండుగలు సంక్రాంతి పండగ దీనినే పెద్ద పండుగ అని కూడా అంటారు. మొదటిరోజు భోగి పండుగ భోగి మంటలు వేయడం, రెండవ రోజు సంక్రాంతి దైవ కార్యక్రమాలు నిర్వహించడం. మూడవది కనుమ పండుగ ను. పశువుల పండగ ను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. సంక్రాంతి రైతులకు అండగా ఉండి తమ పొలాలలో వ్యవసాయానికి సహకారం అందించిన పశువులకు ఆరోజు శుభ్రంగా స్నానాలు చేయించి కుంకుమ బొట్లు అలంకరించి వాటికి ఇష్టమైన ఆహారాన్ని తినిపిస్తారు. ఈ మూడు రోజులు కలిపి పెద్ద పండుగగా జరుపుకుంటారు. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు చేరుకొని బంధువులు రావడం పిల్లలు రావడం అందరూ కలిసి ఎంతో వినోదంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా అందరూ కలిసి పండుగను సంతోషంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే గ్రామాలలో వేడుకలు జరుపుకోవాలని ఆటలు ఆడుకోవడం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం మొదలైనవి బంధువులతో కలిసి ఎంతో ఉత్సాహంతో కొత్త కొత్త వారి మధ్య కొత్త కొత్తగా బట్టలు ధరించి కొత్త వారిని పరిచయాలు చేసుకుంటూ. ఎంతో ఆనందాన్ని పంచుకుంటారు .మూడు రోజులపాటు ప్రతి గ్రామంలో కూడా జనంతో నిండిపోయి .కులాహలంగా కార్యక్రమాలను జరుపుకుంటారు .ఈ పండుగకు చేసిన ప్రత్యేకమైన తిను బండారాలను ఒక్కరూ పంచుకుంటూ నోర్లు తీపి చేసుకుంటారు.వారి యొక్క జీవిత విషయాలని తెలుసుకుంటారు .అందులో భాగంగానే గ్రామాలలో ఉండే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకుంటారు. అలాగే యువత ఎక్కువగా ఆట పోటీల్లో నిమగ్నమై ఆసక్తికరమైన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఈ మూడు రోజుల పండుగను ఎంతో సంతోషంగా గడుపుతుంటారు. ముఖ్యంగా మహిళలు రంగురంగులతో ముగ్గులను వేస్తూ ఎంతో సంతోష వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు యువకులు ప్రజలు యువకులు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు.

## నూతన హాస్పిటల్‌ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు






**ఉండవెల్లి మేజర్ న్యూస్:** మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి శ్రీ సరోజినీ నూతన హాస్పిటల్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రంగారెడ్డి, గజేంద్ర రెడ్డి, జడ్పిటిసి హనుమంత్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ లు శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రకాష్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, కిషోర్, గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,భరత్ రెడ్డి, ఆనంద్, రఘు రెడ్డి, లోకేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# పర్ధిపూర్‌లో ఘనంగా క్రీడా పోటీలు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని పర్ధిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారెడ్డి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు క్రీడలలో





గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్ధిపూర్ గ్రామ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ శకుంతల కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు బురనప్ప, చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ నాయకులు తెలుగు వెంకటేష్, వికలాంగుల వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, పర్ధిపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బ్రహ్మానందం రెడ్డి, శేఖర్ రెడ్డి, నీరటి నరసింహారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, హొన్నిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాధవులు, ఉప్పరి కృష్ణయ్య, డోలుమల్లప్ప, ఖాజామైనుద్దీన్, జీపు రాజు, కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు.



## భారతవాయు సేనలో ఉద్యోగానికి ధరఖాస్తుల స్వీకరణ

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** భారతవాయుసేనలో ఉద్యోగానికి ఆన్‌లైన్ దరఖాస్తులు తీసుకుంటున్నట్లు వింగ్ కమాండర్ గురుప్రీత్ అత్వాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ వాయు కింద 4 సంవత్సరాల సర్వీసు అనంతరం 25శాతం శాశ్వత ఉద్యోగం ప్రాతిపదికన భారత వాయు సేనలో ఉద్యోగ భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయ్యిందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్ లై న్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 17 నుంచి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల తో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ ఉద్యోగానికి అర్హులుగా ప్రకటించారు. మరిన్ని వివరాలకు https://agnipathvayu.cdac.in లింక్ కు లాగిన్ అయి తెలుసుకోవలసిందిగ తెలియజేశారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదిన సందర్భంగా సోమవారం మహబూబ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక సిబ్బందికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్య దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్చార్జ్ వి శివకుమార్, స్టాఫ్ రిపోర్టర్ ఎండి రఫీ, అలీముద్దీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కృష్ణ బ్రిడ్జి పై నుండి వాహనాల రాకపోకలు 45 రోజుల వరకు బంద్
### - యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి.యస్



**మక్తల్, రూరల్‌మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలోనీ మక్తల్ నియోజకవర్గం కృష్ణ బ్రిడ్జి నుండి రాయచూర్ కి వెళ్లే వాహనాలను పూర్తిగ నేటి నుండి తేదీ 2024-01-17 ఉదయం 4:00 గంటల నుండి 45 రోజుల వరకు బంద్ చేయడం జరుగుతుందని జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి.యస్ ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ (బ్రిడ్జ్) వంతెనను కర్ణాటక ప్రభుత్వం మరమ్మత్తులు చేయు సందర్భంగా %చీ౧%-167 రహదారిని బంద్ చేయడం జరుగుతుందని కృష్ణా, మక్తల్, మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన దారులకు అవగాహన నిమిత్తం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని యస్.పి అన్నారు రాయచూరుకి వెళ్ళే వారు మరికల్ సబ్ స్టేషన్ నుండి చిత్తనూరు, అమరచింత జూరాల డ్యాం, గద్వాల్ మీదుగా కేటీ దొడ్డి రాయచూర్‌కు డైవర్షన్ చేయడం జరుగుతుందని యస్.పి తెలిపారు. వాహనదారులు గమనించగలరని పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందించిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రివర్స్ ట్రాక్టర్ ట్రాలీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలకు నగదు బహుమతిని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను తిలకించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు





**వంగూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి వృషభరాజుల బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమలతో కలిసి విచ్చేసి పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన బండలాగుడు పోటీల నిర్వాహకులను అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లాలు యాదవ్ వైస్ ఎంపీపీ సంధ్య నర్సింహారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ ఆనంద్ రెడ్డి శేఖర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వపడేలా క్రీడాకారులు ఎదగాలి
### - కాంగ్రెస్ యువ నాయకుడు జూపల్లి అరుణ్





**పానగల్, మేజర్‌న్యూస్:** భారతదేశం గర్వపడేలా గ్రామస్థాయి నుంచి క్రీడాకారులు ఎదగాలని మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు కాంగ్రెస్ యువ నాయకుడు జూపల్లి అరుణ్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని జూపల్లి యువసేన ఆధ్వర్యంలో మండలంలోని కేతేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ జాతీయస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు సోమవారం జూపల్లి అరుణ్ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. పట్టుదల ఉంటే సాధించనిది అంటూ ఏదీ ఉండదని యువత తనకు నచ్చిన క్రీడపై మక్కువను పెంచుకొని పట్టుదలతో కష్టపడాలని సూచించారు. సంక్రాంతి సందర్భంగా మారుమూల గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన జూపల్లి యువసేన సభ్యులు కేతేపల్లి విష్ణు, శ్రీకాంత్, ఉప్పల్ హనుమంతు, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య ,డబ్బా వెంకటయ్యతో పాటు పలువురిని జూపల్లి అరుణ్ అభినందించారు. మహిళా విభాగం విజేతలకు బహుమతుల ప్రధానం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కేతేపల్లి గ్రామంలో జూపల్లి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ టు ఆల్ వాలీబాల్ పోటీలలో మహిళా విభాగంలో మొదటి విజేతగా నిలిచిన బిహెచ్ఈఎల్ జట్టుకు రూ.20వేల నగదు, జ్ఞాపిక, ద్వితీయ స్థానం సాధించిన హాకీంపేట్ టీంకు రూ. 15 వేలు జ్ఞాపిక, తృతీయ బహుమతి గెలుపొందిన నల్గొండ టీంకు రూ.10వేల నగదు జ్ఞాపిక, నాలుగవ స్థానంలో నిలిచిన బాలానగర్ జట్టుకు రూ. 5 వేల నగదుతో పాటు జ్ఞాపికలను మాజీ జడ్పీటీసీ ప్రస్తుత ఎంపీటీసీ కేతేపల్లి రవి, కేతేపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిన్న నరసింహ తదితరులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులు లేకుండా నమోదు చేయాలి
### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఐ.డి. ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహశీల్దార్లతో శుద్ధమైన ఓటరు జాబిత రూపొందించడం పై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. జనవరి, 1 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు ఇప్పటికే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని , వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు జాబితాలో పేరు నమోదుకు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. తమ లాగిన్ ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని, బి.ఎల్. ఒ స్థాయిలో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయి లో వివరాలు సేకరించి ఆమోదం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి కానందున ఓటర్లు కొన్నిసార్లు పలు దఫాలుగా దరఖాస్తు చేసుకుంటారని, అందువల్ల ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితిలో ను డబుల్ ఎంట్రీ ఉండటానికి వీలు లేదన్నారు. బి.ఎల్. ఒ లు సక్రమంగా పనిచేస్తున్నార లేదా అనేది బి.ఎల్. ఒ సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు కటినంగా ఉంటాయని హెచ్చరించారు. చనిపోయిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్ల జాబితా చేసుకొని సరైన ఆధారాలు, నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఒక పోలింగ్ స్టేషన్ లో ఉండాల్సిన పేరు మరో పోలింగ్ స్టేషన్లో ఉన్నవాటిని గుర్తించి వారి నుండి దరఖస్తు తీసుకొని సరిచేయాలని తెలియజేశారు. జనవరి 20, 21 వ తేదీన రెండు రోజులు వనపర్తి జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవం పై గ్రామంలో పెద్దఎత్తున ముందస్తు ప్రచారం చేయించాలని, టామ్ టామ్ చేయించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నాడు ఉదయం 10 గంటలకే బి.ఎల్. ఒ లు ముసాయిదా ఓటరు జాబితాతో తమ పోలింగ్ కేంద్రాల్లో హాజరు ఉండాలని ఆదేశించారు. 18 సంవత్సరాల వయసు పూర్తి అయిన ప్రతి యువతను గుర్తించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఏ ఒక్కరూ మిగిలి పోకుండా నమొదు చేయించలన్నారు. జాబితాలో ఉన్న పి.డబ్ల్యూ.డి, 80 సంవత్సరాలు పైబడిన వారి పేర్లను ముసాయిదా ఓటరు జాబితాలో మార్కింగ్ చేయాలని తెలియజేశారు. జనవరి 25 నాడు జాతీయ ఓటర్స్ దినోత్సవం నిర్వహణ పై ఇప్పటికే సర్క్యులర్ జారి చేయడం జరిగిందని, మండల కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని ఆదేశించారు.